ప్రజాజ్యోతి
నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం | 26 | మార్చి | 2024
పేజీలు: 6

# హెూలీ వేడుకల్లో రఘువీర్ రెడ్డి



హాలియా,మార్చి25 (ప్రజా జ్యోతి) : నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఆయన నివాసంలో కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.సోమవారం సాగర్లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలతో కలిసి రంగులు చల్లుతూ హెూలీ వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు.జిల్లా ప్రజలందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో రఘువీర్ తోపాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,పోలా సుధీర్,కోకా వెంకటచైతన్య యువజన కాంగ్రెస్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతుంది

## రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మఠంపల్లి మార్చి 25 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాకా సమావేశ ఏర్పాటుకై తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరాసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం మట్టపల్లి గ్రామానికి విచ్చేసి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి ఉత్తమ్ కు స్వాగతం పలికారు. అటు తర్వాత లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకొనుటకు దేవాలయమునకు వెళ్లగా ఆలయ అర్చకులు అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావు విజయకుమార్,ఆలయ ఈఓ సిరికొండ నవీన్ స్వాగతం పలికి దేవాలయంలోకి ఆహ్వానించారు. మంత్రి ఉత్తమ్ దైవ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం సన్నాహక సమావేశ స్థలాన్ని పార్టీ నాయకులతో పరిశీలించారు తరువాత ఆర్యవైశ్య సత్రంలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం దేవాలయ ప్రాంగణంలో

..మిగతా 2లో

# రంగుల కేళీలో యువత ఆనందాల మధ్య హెూలీ సంబరాలు



నిడమనూరు,మార్చి 25(ప్రజాజ్యోతి): రంగుల కేళీ యువత ఆనందాల మధ్య సంబురంగా జరుపుకునే పండుగ చిన్న, పెద్ద,కులం, మతం, అనే తారతమ్యం లేకుండా అందరు కలిసి జరుపుకునే రంగుల హెూలీ సంబరాల్లో భాగంగా సోమవారం నిడమనూరు మండలంలో ఎర్రబెల్లి, రాజన్న గూడెం, నారమ్మగూడెం, పార్వతీపురం, వెనిగండ్ల,రేగులగడ్డ, వేంపాడు, ఊట్కూరు, నందికొండవారి గూడెం, మార్లగడ్డ క్యాంపు, మారుపాక, సూరేపల్లి, వెంకటాపురం గ్రామాలల్లో యువకులు రంగులు, ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హెూలీ సంబరాలు జరుపుకున్నా రు. ఇదేవిధంగా మండలంలోని కస్తూర్భిగాంధీ బాలిక విధ్యాలయంతో పాటు వివిధ గ్రామాలల్లో విద్యార్థిని, విద్యార్థులు మండలంలో హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా నిడమ నూరు జెడ్పిటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి,రాజన్నగూడెం ఎంపిటిసి మజ్జిగపు లక్ష్మీవెంకట్ రెడ్డిలు మాట్లాడుతు సహజ సిద్ధమైన రంగుల శరీరానికి ఔషధంగా పని చేస్తాయని పూర్వీకుల అభిప్రాయం కుంకుమ, పసుపు, మోదుగు

..మిగతా 2లో

# కళాకారులకు అందుబాటులోకి మినీ రవీంద్రభారతి

### ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



2

## ఘనంగా వెంకటేశ్వర స్వామి

# కళ్యాణ మహెూత్సవం

వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి

2





# రంగుల కేళీలో యువత ఆనందాల మధ్య హోలీ సంబరాలు

మొదటి పేజీ తరువాయి...

పూల రంగులతో తయారు చేసిన రంగుల హోళీ ఆడేవారు.కాలక్రమేణ తయారు చేసిన రంగుల వాడకం కీలకమైందన్నారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు సాయిబాబా యూత్ తుకారాం, గౌరు సాయి, సంతుల్ సామంతులు తుకారం, సంజయ్, సోమారపు శ్రీను, రఫీ, నితిన్, వీరేశం, ఎర్రబెల్లి యూత్ సభ్యులు కే. మధుకర్ రెడ్డి, పగ్గిళ్ళ శివ, నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐతగోని మధు, రవి, శివతరుణ్ , లక్ష్మీనారాయణరెడ్డి,విద్యార్థిని ,విద్యార్థులు,చిన్నారులు, వివిధ గ్రామాల యువకులు ,తదితరులు, పాల్గొన్నారు.



## కళాకారులకు అందుబాటులోకి మినీ రవీంద్రభారతి

ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 25, ( ప్రజా జ్యోతి ): ఎంతోకాలంగా మిర్యాలగూడ ప్రజలు ఎదురుచూస్తున్న మినీ రవీంద్ర భారతి నిర్మాణంపూర్తిచేసుకుని నేడు ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందంగా ఉందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు.సోమవారం రాత్రి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆడిటోరియాన్ని ప్రారంభించారు.మొదటగా కమిటీ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం శ్రీరామ విజయం పౌరాణిక పద్య నాటకాన్ని తొలిసారిగా వేదికపై ప్రదర్శించడంతో ప్రేక్షకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాకారులు , కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ తెలంగాణ అందులో పోరాటాల పురిటి గడ్డగా ఉన్న నల్లగొండ కళాకారులకుపెట్టింది పేరు అన్నారు.మిర్యాలగూడలో కూడా సాంస్కృతిక కళాకారులు, కవులు, గాయకులు, దర్శకులు, బహుముఖ ప్రజ్ఞాశాలులు ఉన్నారని, వారిలోని ప్రతిభ పాటవాలు వెలుగులోకి వచ్చేందుకు, ప్రేక్షకులకు మానసికోల్లాసాన్ని కలిగించేందుకు కళాభారతి ఆడిటోరియం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పొదిల శ్రీనివాస్, ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు, అధ్యక్షులు గ్యార సాయిలు, బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ, ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి రామావతారం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కేంద్రంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాబోతుంది

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేయడం జరుగుతుందని ఉదయం 10 నుండి 11 గంటల వరకు ముఖ్యులు దేవాలయ దైవదర్శనం ఉంటుందని 11 గంటల నుండి ఒంటిగంట వరకు ముఖ్య నాయకులకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు దేశ చరిత్రలో స్వేచ్ఛగా ప్రజాస్వామ్య దేశంగా మిగలాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించి బిజెపిని ఓడించాలని క్రమక్రమంగా చూస్తున్న విషయం ఏమిటంటే మోదీ నిరంకుశ విధానం ఈ దేశంలో కొనసాగుతుందని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని ఖూనీ చేసే విధంగా పాలన నడుస్తుందని ప్రతిపక్షాలతో చర్చలు లేకుండా స్వతంత్ర భారతదేశంలో మొట్ట మొదటిసారి చివరి సమావేశంలో 146 మంది ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంటు సాక్షిగా గెంటి వేసిన ఘనత బిజెపి ప్రభుత్వ నరేంద్ర మోడీకే దక్కిందని పార్లమెంటు వ్యవస్థలో మీడియా బిజెపి చెప్పు చేతుల్లో నడుస్తుందని గతంలో భారత దేశంలో మీడియాకు స్వేచ్ఛ ఉండేదని ఇప్పుడు అది లేదని వారిని తొక్కి పట్టి వారి కబంధహస్తాలతో వారిని మూసేస్తున్నారని ఎవరైనా ప్రభుత్వం మీద రాస్తే కేసులు వేసి దేశద్రోహం కింద జైల్లో వేస్తున్నారని పార్లమెంటు నరేంద్ర మోడీ చెప్పిన అబద్ధాలు 2016 నుండి 2020 వరకు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్నారు నేటి వరకు ఆ ఊసే లేదని రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న పెద్దమనిషి వారి ఆదాయం పెంచకపోగా సగానికి పడిపోయిందని రైతుకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత చేయడానికి ఆందోళన చేస్తున్న రైతులపై అణిచివేత చర్యలకు పాల్పడ్డారని ఆ ధర్నాలో ఎందరో కాల్పుల్లో చనిపోయారని నరేంద్ర మోడీ మొన్నటికి దేశం మొత్తం ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తానన్నారు కానీ మొత్తం రాష్ట్రంలో కెసిఆర్ మోడీ ఇద్దరు దగా చేసారని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోదీ ఆ మాట దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలు ఆగమాగం చేశారని పారిశ్రామిక రంగం దెబ్బతిన్నది వ్యవసాయ రంగం దెబ్బతిన్నది ఉద్యోగాలు రాలే రైతుల ఆదాయం పెరగలే అన్ని విధాలుగా బిజెపి ప్రభుత్వం



తెలంగాణను మోసం చేసింది తెలంగాణ ఏర్పడిన చట్టం పార్లమెంటులో చట్టం కింద ఉన్న బిల్లు కాజీపేటలో రైల్వే ఫ్యాక్టరీ గాని బయ్యారంలో స్టీల్ ప్లాంట్ గాని ఏ ఒక్క హామీ కూడా బిజెపి ప్రభుత్వం నెరవేర్చలేదు తెలంగాణలో వారికి ఓటు అడిగే హక్కు లేదు వారి సమాజాన్ని మతపరంగా విభజించి రాజకీయ లబ్ధి పొందే విధంగా చేస్తున్నారు పార్లమెంటు ఎన్నికల్లో భారత దేశంలో ఇండియా కూటమి ఎన్నికల్లో





గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి చిత్తుచిత్తుగా ఓడిపోతుందని ఇక బిఆర్ఎస్ కు ఓటు వేసి తమ ఓటును ప్రజలు వృధా చేసుకోవద్దని బిఆర్ఎస్ రాష్ట్రంలో ఇక మిగలదని దేశంలోనైనా రాష్ట్రంలోనైనా బిజెపి కాంగ్రెస్ కు మధ్య పోటీ ఉంటుందని రాష్ట్రంలో 12 నుండి 13 పార్లమెంటు స్థానాలు రాబోతున్నాయని భారత దేశంలోనే అతిపెద్ద సభ్యత్వ కార్యక్రమం నల్లగొండ పార్లమెంటు పరిధిలో జరిగిందని భారతదేశంలోనే అతి ఎక్కువ మెజార్టీ వచ్చే దిశగా నల్లగొండ నుండి ప్రయత్నం చేస్తున్నామని మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో పార్లమెంటు పరిధిలో నియోజకవర్గాలలో మెజార్టీ మూడు లక్షల దాటిందని తెలంగాణ మొత్తం అసెంబ్లీ ఎన్నికలు జరిగితే ఎక్కువ మెజార్టీ నల్లగొండ పార్లమెంటు స్థానంలో మూడు లక్షల వరకు మెజార్టీ దాటిందని తెలంగాణ మొత్తంలో నల్లగొండ పార్లమెంటు పరిధిలో సుదీర్ఘంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎంతో శ్రమించి పార్టీ పటిష్టతకు కట్టుబడి ఎన్నో అవమానాలు కేసులు పెట్టిన వారు జంకకుండా పార్టీ వైపు ఉండి గెలిపించారని వారి శ్రమ వృధా కాదని అలాగే రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా చత్తా చాటుతామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి



నిడమనూరు ,మార్చి25 (ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్



రెడ్డి,నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి లు హాజరైయ్యారు.అనంతరం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి శ్రీ అలివేలు మంగసమేత వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముప్పారం వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ యడవల్లి విజయ్ కుమార్ రెడ్డి,హాలియ మున్సిపాలిటీ చైర్మన్ సలహాదారుడు యడవెల్లి నరేందర్ రెడ్డి,నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం, నిడమనూరు జెడ్పీటిసి నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి,మేరెడ్డి నరేందర్ రెడ్డి, మేరెడ్డి వెంకట్ రాహుల్,మేరెడ్డి వివేక్ రెడ్డి,చెరక శ్రీను,ముప్పారం ఎంపీటీసీ బాస్కరి నాగేంద్ర నారాయణ,శివాలయం చైర్మన్, దేవస్థానం డైరెక్టర్ లు ,చిలకలగంగాధర్, మాజీ ఎంపీటీసీ పాపయ్య, మునిగ లింగయ్య, అంజయ్య, లక్ష్మీ నారాయణ,వీరేశం, ఘనపురం సత్యానారాయణ,కొండల్ ,శంకర్, నరేష్, అనిల్ తదితరులు,పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత అప్పారి ఆశయాలను సాధించాలి

**కోదాడ టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా అప్పారి వెంకటస్వామి వర్ధంతి**




కోదాడ టౌన్ మార్చి 25 ( ప్రజా జ్యోతి): ఉమ్మడి రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉద్యమ నిర్మాత అప్పారి వెంకటస్వామి ఆశయాలను సాధించాలని సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం కోదాడ యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో కోదాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అప్పారి వెంకటస్వామి వర్ధంతి నిర్వహించి మాట్లాడారు. అప్పారి వెంకటస్వామి విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడిన ఉపాధ్యాయ సంఘ నాయకుడన్నారు. యుటిఎఫ్ సంఘం బలో పేతానికి జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి అన్నారు. అప్పారి వెంకటస్వామి చేసిన సేవలను స్మరించారు అనంతరం అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి జనార్ధన్, డివిజన్లోని ఐదు మండలాల బాధ్యులు పిచ్చయ్య మండవ ఉపేందర్ మాతంగి శ్రీనివాస్ బచ్చయ్య, నక్క శ్రీనివాస్ సీనియర్ నాయకులు కిషోర్ ,హమీద్ తదితరులు పాల్గొన్నారు.



## బుడిగె పెంటయ్య గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

రాజాపేట, మార్చి 25 (ప్రజా జ్యోతి): రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు అన్ని పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రఘునాథపురం గ్రామస్తులు, మండలంలోని పెంటయ్య గౌడ్ అభిమానులు ఆప్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.



## తిరుమలగిరి లోఘనంగా హోలీ వేడుకలు

తిరుమలగిరి మార్చి 25 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నాడు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో యువకులు మహిళలు చిన్నారులు ఉదయం నుండే గ్రామాల్లోని వీధుల్లో తిరుగుతూ హోలీరంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు . గ్రామాలలో హోలీ సంబరాలతో వీధులన్నీ రంగుల మయమైపోగా యువకులు చిన్నారులు విద్యార్థులు మహిళలు తమ వయసుతో భేదం లేకుండా హోలీ వేడుకల్లో కేరింతలు కొడుతూ గ్రామాల్లో డప్పు చప్పులతో నృత్యాలు చేసుకుంటూ వీధుల్లో తిరుగుతూ ఒకరినొకరు హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ప్రతి సంవత్సరం జరిగే హోలీ సంబరాలు మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మోదుగు పూలుతోపాటు వివిధ రంగులతో తయారుచేసిన రంగుల నీళ్లను ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. అలాగే కొంతమంది రంగులను చల్లుకుంటూ బైకులపై తిరుగుతూ కేరింతలు కొట్టారు మండలంలో వివిధ రాజకీయ పార్టీలతో పాటు ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొన్నారు హోలీ పండుగను ప్రశాంత గా మండలంతో పాటు వివిధ గ్రామాల్లో జరుపుకున్నారు



## రాజపేట మండల కేంద్రములో ఘనంగా హోలీ సంబరాలు

రాజాపేట, మార్చి 25 ( ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని విద్యార్థిని, విధ్యార్థులు సోమవారం హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ సంతోషంతో, ఉత్సాహంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పెంట శ్రీకర్ ,జి.మణి ప్రసాద్, ఆదేపు శరత్ చంద్ర, ఎక్కలదేవి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సాహంగా సంతోషంగా శ్రీకర్ వయోభేదం లేకుండా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## హోరెత్తిన హోలీ సంబరాలు

**దీపావళి తర్వాత దేశంలో అత్యంత వైభవంగా జరుపుకొనే వేడుక**

**మండల వ్యాప్తంగా మిన్నంటిన హోలీ సంబురాలు**



గరిడేపల్లి మార్చి 25 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల వ్యాప్తంగా మిన్నంటిన హోలీ సంబురాలు. ప్రజలు సోమవారం ఘనంగా హోలీ పండుగ జరుపుకున్నారు తెలుగు నెలల్లో చివరిది వసంత కాలంలో వచ్చే ఈ హోలీ పండుగ ప్రతి ఇంట్లో ఆనందాన్ని తీసుకొస్తుంది.ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజు హోలీ పర్వదినాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది.ఈ పండుగను హోలీ పండగ అని కొందరు,కాముని పున్నమి అని మరికొందరు అంగరంగ వైభంగా జరుపుకున్నారు.పెద్దలు పిల్లల్లా మారి జరుపుకునే ఈ పండగ కోసం పిల్లలు ఎంతో ఇష్టంగా ఎదురుచూస్తారు.హోలీ రోజున తమ స్నేహితులను రంగులతో ముంచి తేలుస్తూ ఎంజాయ్ చేశారు.వసంత కాలంలో వచ్చే పండుగ కాబట్టి పూర్వం ఈ పండుగను వసంతోత్సవం పేరిట జరుపుకునేవారు దీపావళి తర్వాత దేశంలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగల్లో హోలీ ఒకటి.ఈ పండుగ సత్యయుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు చెబుతున్నాయి అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థం.



## కోదాడలో ఘనంగా హోలీ సంబరాలు

**పెద్ద ఎత్తున పాల్గొన్న యువత**

**హోలీ శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు అంజి గౌడ్ ..**



కోదాడ టౌన్ మార్చి 25 (ప్రజా జ్యోతి): కోదాడలో హోలీ సంబరాలు కలర్ ఫుల్ గా జరుపుకున్నారు. సోమవారం కోదాడలో సంబరాలు అంబరానంటాయి. ఉరకలేసే ఉత్సాహంతో యువత విద్యార్థులు రంగులతో వీధుల్లోకి వచ్చి పరస్పరం చల్లుకున్నారు. ఆటపాటలలో మునిగి తేలారు. పెద్ద ఎత్తున హోలీ ఆడారు. ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పండుగ నిర్వహించుకున్నారు. పట్టణంలోని 30 వ వార్డులో జరిగిన హోలీ సంబరాలలోటియుడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ యువతతో, ప్రజలతో కలిసి హోలీ వేడుకలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు, జర్నలిస్టులకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా యూత్ సభ్యులు, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించాలంటూ మౌన ప్రదర్శన

కోదాడ టౌన్ మార్చ్ 25 (ప్రజా జ్యోతి): పెట్రోలియం డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో మౌన ప్రదర్శన నిర్వహించారు ముందుగా గుడిబండ రోడ్డు లో గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ మాట్లాడుతూ తాము దశాబ్దాల కాలంగా పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నామన్నారు వినియోగదారులకు కావలసిన అన్ని రకాల సేవలను సదుపాయాలను అందిస్తున్నామన్నారు తమకు ఆయిల్ కంపెనీలు చెల్లిస్తున్న కమిషను గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి పెంపుదల లేకుండా చెల్లిస్తున్నారన్నారు బంకులలో నిర్వహణ ఖర్చులు విద్యుత్ చార్జీలు తదితర ఖర్చులు పెరగడంతో ప్రస్తుతం తమకు వచ్చే కమిషన్ సరిపోవడం లేదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ




కమిషను పెంచడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు అనంతరం డీలర్లు నోటికి నల్ల వస్త్రాన్ని కట్టుకొని మౌన ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో డీలర్లు గరినే శ్రీధర్ వంగవీటి లోకేష్ గన్నవరపు నాగరాజు శేషు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

## పిల్లలమర్రిలో ఘనంగా రథోత్సవం



సూర్యాపేట రూరల్ మార్చ్ 25(ప్రజాజ్యోతి ): మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి 120 వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల్లో పురాతనమైన రథంపై స్వామి వార్ల ఉత్సవ విగ్రహా లను ఉంచి ఊరేగించారు. అనంతరం హెూలీ వేడుకలను జరుపుకున్నారు. డీజే పాటలకు మహిళలు, యువత రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు మరింగంటి వరదాచార్యులు, ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు రాక ఎనిమిది నెలలు జీవనం సాగించేదెలా

### గ్రామపంచాయతీ సిబ్బంది ఆవేదన



పెన్ పహాడ్ మండలం మార్చి 25 (ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండలంలోని మొత్తం 29 గ్రామపంచాయతీ లలో గ్రామపంచాయతీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వారు చాలీచాలని వేతనాలతో కొలువులు చేస్తున్న వారికి ఇచ్చే వేతనం తక్కువ అయినప్పటికీ ఎనిమిది నెలల నుండి వేతనాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది ఆవేదన చెందుతున్నారు. కుటుంబంలో భార్య పిల్లల పోషణ కొరకు అప్పులు చేసి ఎనిమిది నెలల నుండి జీవనం సాగిస్తున్నామని. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది ఇబ్బందులను గమనించి ఎనిమిది నెలల వేతనం ఇచ్చి ప్రతినెల వేతనం ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల గ్రామపంచాయతీ వర్కర్స్ అధికారులను కోరుతున్నారు.



## పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్

పెన్ పహాడ్ మండలం మార్చి 25(ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ఆదేశాల మేరకు,మండల పరిధిలోని సోమవారం సాయంత్రం చీదేళ్ల,గాజుల మల్కాపురం గ్రామాలలో సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ పేరిక రవీందర్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ రవీందర్, ఇరువురు మాట్లాడుతూ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భద్రత, భరోసా కల్పించడానికి వర్గ, బేధాలు లేకుండా అల్లర్లు జరగకుండా శాంతి భద్రతలు కల్పించడానికి సాయుధ పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ జరిగిందన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ పోలీస్ బృందం, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 19వ వార్డులో చిన్నారుల హెూలీ సంబరాలు

సూర్యాపేట ప్రతినిధి మార్చి 25 (ప్రజాజ్యోతి): సూర్యాపేట పట్టణంలో 19 వ వార్డు భగత్ సింగ్ నగర్ లో ప్రజలందరూ హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. వీధులలో రంగులతో నిండిపోయాయి.ప్రజలు హెూలీ పండుగ సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ చిన్నారులు కుల మత భేదం లేకుండా హిందువులు ముస్లింలు క్రైస్తవులు అందరూ కలిసి హెూలీ వేడుకలు జరుపుకున్నారు.



## అఖిల భారత అయ్యప్ప భక్తులు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ




మోతె మార్చి 25 (ప్రజాజ్యోతి ): మోతె మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి వారి కళ్యాణ మహెూత్సవంలో సోమవారం మోతె మండల అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రసార కమిటీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకల సందర్భంగా మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుంట నారాయణరెడ్డి, అప్పల లక్ష్మయ్య బొక్క వీరారెడ్డి, గుండ్లపల్లి నాగేశ్వరరావు,డాక్టర్ ఉపేంద్ర చారి, గురజాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

### పట్టుబడ్డ మద్యం ,కేసు నమోదు

నాంపల్లి, మార్చి,25(ప్రజా జ్యోతి):పార్లమెంటు ఎన్నికల ఎన్ఫోర్స్మెంట్లో భాగంగా సోమవారం నాంపల్లి మండలం బండ తిమ్మాపురం గ్రామానికి చెందిన యల్ల రాములు అలాగే అదే గ్రామానికి చెందిన నరేష్ ల బెల్ట్ షాపులపై నాంపల్లి పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం పట్టుబడ్డట్లు, మద్యం స్వాధీనం చేసుకుని బెల్ట్ షాపులపై కేసు నమోదు చేసినట్టు స్థానిక ఎస్సై లచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వారిని రేపు బైండోవర్ చేయనున్నట్లు ఎస్సై తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.







# లింగో.. ఓలింగో నామస్మరణతో మారుమ్రోగుతున్న ఎర్రబెల్లి గుట్ట..

**జనసంద్రమైన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర**

**మూడోవరోజుకు చేరుకున్న ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర**

**ముగిసిన లింగమంతులస్వామి మాణిక్యాలదేవి కళ్యాణం**

**భక్తులతో కిక్కిరిసిన ఎర్రబెల్లి లింగమంతుల గుట్ట**

**ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి మొక్కలు తీర్చుకున్న యాదవులు**

**రాష్ట్ర, జిల్లాల నలుమూల నుంచి తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దురాజ్ పల్లి జాతర తర్వాత యాదవుల అతి పెద్ద రెండోవ జాతర**

**జాతరకు హాలియ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహణ**

నిడమానూరు, మార్చి 25(ప్రజాజ్యోతి):లింగో.. ఓలింగో నామస్మరణంతో మారుమ్రోగుతున్న ఎర్రబెల్లి గుట్ట..జనసంద్రమైన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామిని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి లు దర్శించుకున్నారు.అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని లింగమంతుల స్వామి(ఎర్రబెల్లి) శ్రీ లింగమంతుల జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో లింగమంతుల స్వామి గట్టు ప్రాంతం జనసంద్రంగా మారింది. శ్రీ లింగమంతుల స్వామికి, చౌడమ్మ తల్లికి భక్తులు మొక్కులు చెల్లించారు. మూడోవ రోజు సోమవారం తెల్లవారుజామున మొదలుకొని రాత్రి వరకు భక్తులు పెద్దఎత్తున గట్టుకు చేరుకుని లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. సుమారు లక్షల మంది భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం భక్తులు గండదీపాలు వెలిగించి ప్రదక్షిణలు చేశారు. వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా వండిన బోనాలపై ఉన్న మట్టిచిప్పలో ఒత్తులు వెలిగిం చి గుడిచుట్టూ ప్రదక్షిణలుచేసి దీపాలను స్వామి వారికి అప్పగించారు.

## జాతర ప్రాశస్త్యం పెంచిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి

ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర ప్రాశస్త్యాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. సోమవారం జయవీర్ రెడ్డి శ్రీ లింగమంతుల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ అంచనాలకు మించి వస్తున్న భక్తులతో స్వరాష్ట్రంలో ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర కన్నుల పండువగా సాగుతుందని అన్నారు. సూదూర ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులకు ఏ విధమైన ఇబ్బందులూ కలుగకుండా అధికారులు ఏర్పాట్లు చేశారని చెప్పారు.అదేవిధంగా సోమవారం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా దూరాజ్ పల్లి శ్రీ లింగమంతుల జాతర) తర్వాత ఎర్రబెల్లి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య మాట్లాడుతు శనివారం మార్చి 23న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామ యాదవులు మందగంపలతో జాతర మొదలై ఆదివారం మార్చి 24వతేది రాత్రి 10గంటలకు తల్లిగంప, తెల్లవారుజామున 2గంటలకు శ్రీ లింగమంతులస్వామి, మాణిక్యాలదేవి కళ్యాణం, మార్చి25వతేది సోమవారం ఉదయం 8గంటలకు శ్రీ లింగమంతుల స్వామికి (నైవేద్యం) బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. అనంతరం భక్తులు సుమారు 35-60వేల మంది భక్తులు శ్రీ లింగమంతుల స్వామి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5గంటలకు యలమంతమ్మ బోనాలు సమర్చినట్లు ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలిపారు. అదేవిధంగా ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర సందర్భంగా లింగమంతుడు, మాణిక్యాలదేవిల కళ్యాణం పాటు ఐదుగురు అమ్మలకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందురు రఘువీర్ డ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా హాలియ సీఐ ఎస్ఐ గోపాల్ రావు లు ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర సందర్భంగా ఉమ్మడి అంధప్రదేశ్ రాష్ట్రాల నలుముల నుంచి వస్తున్న భక్తులు అధిక సంఖ్యలో జాతరకు వచ్చిన పోలీస్ బందోబస్తు నిర్వహించినట్లు శ్రీ లింగమంతుల స్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హజరు కావడంతో పాటు ట్రాఫిక్ జామ్ కాకుండా అదేవిధంగా భక్తులకు ఇబ్బందుల పడకుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తులో భాగంగా ఎస్ఐలు 08మంది, ఏఎస్ఐ 02గురు, హెడ్ కానిస్టేబుల్ లు 04గురు, కానిస్టేబుల్ 13మందిని, హెూంగార్డులు 25మందిని నియమిస్తున్నట్లు హాలియ సీఐ జి.జనార్ధన్ ,ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు ఎంపిపి బోల్లం జయమ్మ, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమట్టారెడ్డి,ఎంపిపిసలహాదారుడు బోల్లం రవియాదవ్,ఎర్రబెల్లి లింగమంతుల స్వామి చైర్మన్ మశిముక్కు మట్టయ్య,మాజీ ఎంపీటీసీ పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, సిద్దునూరి వెంకటేశ్వర్లు ,నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఐతగోని మధు, నిడమనూరు మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మెరుగు శ్రీను , ఆర్గనైజింగ్ సభ్యులు పగిళ్ల శివ,దూసరి మహేష్ గౌడ్,కొండల్ ,మల్లికంటి కోటేష్ ,జక్కలి లింగయ్య,మశిముక్కురవి, మధుకర్ రెడ్డి ,వట్టికోటి రవి,నర్సయ్య ఎర్రబెల్లి గ్రామ ప్రజలు , యువకులు, తదితరులు ,పాల్గొన్నారు.







# కంటి చూపు లేకపోతే ఏటీ.. అంధుల టెన్నిస్ క్రీడలో మేటి

**అంతర్జాతీయ పోటీల్లో పాల్గొంటున్న షేక్ ఉమర్ అహ్మద్**

మిర్యాలగూడ,మార్చి 25,( ప్రజా జ్యోతి ): నిరుపేద కుటుంబం లో పుట్టిన అతన్ని విధి వెక్కిరించింది.... ప్రమాదవశాత్తు చిన్నప్పుడే కంటిచూపులు కోల్పోయాడు... అంధుడైనా పట్టు వదలకుండా చదువు లో,ఆటలో రాణిస్తూ.... జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే స్థాయికి ఎదిగాడు... ఎందరికో స్ఫూర్తినిస్తున్న మిర్యాలగూడ వాసి షేక్ ఉమర్ అహ్మద్. మిర్యాలగూడ ఎన్ఎస్పీ క్యాంపు లో నివసిస్తున్న నిరుపేద పెయింటర్ షేక్ జానిమియా, ఖమరున్నిసా కుమారుడైన షేక్ ఉమైర్ అహ్మద్ చిన్నతనంలో ఆటలు ఆడుతుండగా తలుపు బేడెం గుచ్చుకుని ఎడమ కన్ను చూపు కోల్పోయాడు. అదేవిధంగా కుడి కన్ను చూపు కూడ మందగస్తూ వచ్చింది. కంటి శస్త్ర చికిత్స చేసినా ఫలితం దక్కలేదు.అయినా ధైర్యం కోల్పోకుండా తరగతి గదిలో బ్లాక్ బోర్డు కనిపించక పోయినా ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు విని పదో తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాడు.2014లో ఇంటర్మీడియట్ హెచ్ఇసి గ్రూపులో 872 మార్కులతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. నిజాం కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి దూరవిద్య ద్వారా పోస్టు గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్ గా మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉద్యోగం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. అంధుల టెన్నిస్ క్రీడపై అవగాహన, ఆదరణ లేకున్నా స్నేహితుల సహకారంతో శబ్ధాన్ని బట్టి బంతిని కొట్టే ప్రాక్టీస్ చేసాడు. మొదటి సారి 2019లో ముంబైలో జరిగిన అంధుల టెన్నిస్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులను మెప్పించాడు.అంధుల టెన్నిస్ కు వాడే బంతి జపాన్ లో లభిస్తుంది అలాంటి రెండు బంతులను నిర్వాహకులు ఉమర్ కు ఇవ్వగా నెల రోజులు వాటితో ప్రాక్టీస్ చేశారు. అనంతరం అతని స్నేహితులు 12 బంతులు ఇప్పించారు. హైదరాబాద్ కోఠి మెడికల్ కాలేజీలో బాగా ప్రాక్టీస్ చేసి 2020లో పంజాబ్ రాష్ట్రం పాటియాలాలో జాతీయ స్థాయి టెన్నిస్ లో ద్వితీయ బహుమతి సాదించి ఇటలీ అంతర్జాతీయ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారు. కరోనా కారణంగా ఇటలీ వెళ్లలేక పోయారు.గత జనవరి 9,10న గోవాలోని పనాజీలో జరిగిన జాతీయ స్థాయి పోటీలో పాల్గొని ద్వితీయ బహమతి సాధించారు. కంటి చూపు లేకపోయినా పట్టుదలతో,ఆత్మస్థైర్యంతోఅంతర్జాతీయ క్రీడా పోటీలకు ఎంపిక కావటం పట్ల పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.





## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప జన్మదిన వేడుకలు

గరిడేపల్లి మార్చి 25(ప్రజా జ్యోతి): భక్తిశ్రద్ధలతో అయ్యప్ప జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోమవారం గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన హుజూర్ నగర్ సీఐ చరమందరాజు,స్థానిక ఎస్ఐ ఈటె సైదులు.అయ్యప్ప భక్తులు నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణం లో పండగలు జరుపుకోవాలని సూచించారు. ఎవరు ఏ స్థాయికి ఎదిగిన కుటుంబ వ్యవస్థ,సాంప్రదాయ పద్ధతులను మరవరాదని కోరారు.అయ్యప్ప మాలధారణ అన్ని వర్గాలను భక్తి భావంతో ఒకే చోటుకి అందర్నీ చేరుస్తుందని తెలిపారు. తారతమ్యాలు లేకుండా అయ్యప్ప జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. అయ్యప్ప ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు.నేటి తరానికి టెక్నాలజీ తో పాటు భక్తి భావం,సేవ దృక్పథం ఉండాలని అన్నారు.గ్రామ ప్రజలు అయ్యప్ప జన్మదిన వేడుకలను,అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఎవరు వృధా చేయకుండా అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై ఈటె సైదులు అయ్యప్ప భక్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఎండుతున్న పంటలు, కాపాడుకునేందుకు ట్యాంకర్ల ద్వారా

# పొలాలకు నీరు పోస్తున్న రైతులు



రాజపేట, మార్చి 25 (ప్రజాజ్యోతి) :భూగర్భ జలాలు అడుగంటి గత కొన్ని సంవత్సరాలుగా లేని సాగునీటి సమస్య ఈసారి రావడంతో పంట పొలాలు ఎండుతున్నాయి. రోజు రోజుకు ఎండిపోతున్న పంట పొలాల ఎకరాల సంఖ్య పెరిగిపోతూ అన్నదాతలకు శోకాన్ని మిగిలుస్తున్నాయి. ఇప్పటికే సుమారు వెయ్యి ఎకరాల వరి పంట నీరు లేక ఎండిపోయినట్లు రైతులు చెబుతుండగా పంట చేతికొచ్చేసరికి మరికొంత నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల్లో చేతికొచ్చే పంట ఎండిపోతుండగా అన్నదాతల తిప్పలు, ప్రయత్నాలు చూస్తుంటే బాధ కలుగుతుంది. ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పంట పొలాలకు కొందరు రైతులు అందిస్తుండగా, మరికొందరు రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తూ వరుణుడి కరుణ కోసం ప్రార్థిస్తున్నారు. ఇలా అనేక రకాల తిప్పలు పడుతున్న అన్నదాతలు కొందరు తప్పని పరిస్థితుల్లో చేతులెత్తేసి పశువులకు మేత కు వదిలి వేస్తున్నారు. గతంలో రాజపేటలో ఎండిన పంటలపై అధికారులకు విన్నవించుకోగా, ఇటీవల కుర్రారం గ్రామానికి చెందిన తరిగొప్పుల మల్లయ్య తాను సేద్యం చేసిన రెండున్నర ఎకరాల పంట కళ్ళముందే ఎండిపోవడంతో మనస్థాపానికి గురవుతున్నారు. ఇటీవల రాజపేట మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారిని మాధవి వరి పంట ఎండిపోయిన వివరాలను సర్వే చేయగా 413 ఎకరాలు పంట ఎండిపోయినట్లు అట్టి నివేదిక అధికారులకుపంపినట్లు చెప్పారు. మరికొంత పంట కూడా నష్టం వాటినే పరిస్థితులు ఉన్నాయని ఆమె వివరించారు. కాగా రైతుల వారీగా నష్టం వివరాలను అధికారులు కోరలేదని ఏవో మాధవి చెప్పారు. ఈ యాసంగి పంట మండలంలో 16,603 ఎకరాలు వరి సేద్యం చేయగా 17 ఎకరాలలో మొక్కజొన్న, 26 ఎకరాలకు పైగా కూరగాయల్లో పంటలు సేద్యం చేసినట్టు తెలిపారు. గత ఏడాది వరి పంట 16,800 ఎకరాలు సేద్యం చేసినట్లు ఈసారి తక్కువ సేద్యం చేయగా అందులో పంటలు భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల ఎండిపోతున్నాయని చెప్పారు. మండలంలో 35,000 ఎకరాల సేద్యానికి అనుకూలంగా ఉందని పూర్తి పంటలు బోర్లు బావుల ద్వారానే పండిస్తున్నారని ఏ. ఓ చెప్పారు. రాజపేట మండలంలో ప్రతి సంవత్సరం పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల బీభత్సం సేద్యమయ్యే పంటలో తప్పకుండా 10 శాతం నష్టం కలిగిస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తూ అప్పుల ఊబిలో కోరుకు పోయేలా చేస్తుంది. వీటికి తోడు రైతుబంధు అమలు జరుగుతున్నప్పటినుండి వ్యవసాయ సేద్యానికి అవసరమయ్యే ప్రభుత్వం సబ్సిడీపై అందించడం లేదు.



దీంతో రైతులు ఒకింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వలు లేకుండా పంట సేద్యం ఎంతో శ్రమించి చేయడం రాజపేట మండల రైతులకు మరొక శాపంగా మారింది. ఇలా పంట సేద్యం మొదలుకొని విక్రయించే వరకు ఆరుగాలం శ్రమిస్తున్న అన్నదాతలకు అడుగడుగునా కష్టాలు నష్టాలే కలుగుతున్నాయి. పాలకులను ప్రజాప్రతినిధులను మారుస్తున్నప్పటికీ రైతుల కష్టాలు మారడం లేదని తలరాతలు అలాగే ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు. భూగర్భ జలాలపై ఆధారపడకుండా కాలువల ద్వారా రాజపేట మండల రైతులకు సాగునీరు అందించాలని, అప్పటివరకు ఎండిన నష్టపోయిన పంటలకు ప్రత్యేక నిర్ణయం తీసుకొని రాజపేట మండలం రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతుల కోరుతున్నారు. మార్చి 6వ,తేదీన రైతు వేదిక భవనంలో రైతులతో కలిసి అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడిన విధంగా ఎండిన పంటలను వెంటనే సర్వే చేసి, గతంలో వడగండ్ల వలన నష్టపోయిన రైతులకు కూడా పరిహారం ఇవ్వాలనే విషయాన్ని వెంటనే అమలు చేయాలని రాజపేట మండల రైతులు కోరుతున్నారు. అతివృష్టి, అనావృష్టి వల్ల, వడగండ్ల వల్ల, అడవి పందులు, నెమళ్లు, కోతులు వల్ల జరిగే పంటల నష్టాలకు రైతును యూనిట్ గా ప్రకటించి తగిన పరిహారం అందించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పంటల సేద్యం రాజపేట మండలంలో తక్కువ అయ్యే పరిస్థితులు ఉంటాయని ఆందోళన చెందుతున్నారు.

# ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీటి కష్టాలు

**ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చిన భక్తులకు చేదు అనుభవం ఎదురైంది..**



నిడమనూరు మార్చి 25 ప్రజాజ్యోతి :ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చిన భక్తులకు, త్రాగునీటి కష్టాలు తప్పలేదు... రెండేళ్ల కోసారి వచ్చే ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి సౌకర్యం కొరత లేకుండా చూసుకోవాలని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్యకు ముందస్తుగా పలువురు సూచించారు. నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి ఎంపిటిసి ముల్క సుగుణ శ్రీనివాస్ రెడ్డి ,గత కొద్ది రోజుల క్రితం నిడమానూరు మండల సభలో ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి అవసరాల దృష్ట్యా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా నిడమానూరు మండలంలోని 29 గ్రామ పంచాయతీ ట్యాంకర్లు ఏర్పాటు చేసిన కాని సోమవారం తెల్లవారు జామున మండలంలోని ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీటి అవసరాల కోసం అదనంగా సుమారు20 వాటర్ ట్యాంకర్లు అందుబాటులోకి ఉంచుతామని ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య తెలియజేశారు. కానీ అసలే...వేసవి కాలం.. నియోజకవర్గంలో అసలే త్రాగునీటి కష్టాలు ఉన్నాయి.ఈ సమయంలో సోమవారం ఉదయం ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చిన యాదవ్ సోదరులు,భక్తులకు సరిపడా త్రాగునీటి సరఫరా చేయడం కోసం ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల గుట్టకు ఎడమవైపు, ఉన్న నీటి తొట్టెలు నిరుపయోగంగా భక్తులకు దర్శనమిచ్చాయి.దీంతో పాటు గుట్ట ఎదురుగా గతంలోనే ఉన్న మిని ట్యాంకును నిర్మించారు.కాని సోమవారం తెల్లవారుజామున భక్తులు భారీగా తరలి వచ్చారు.ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు భారీగా భక్తులు రావడంతో త్రాగునీటి సౌకర్యాలు కల్పించక పోవడంతో ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర ఆలయ చైర్మన్ మశిముక్కు మట్టయ్య, కమిటీ సభ్యులు పూర్తిగా విఫలమైయ్యారని పలువురు పేర్కొంటున్నారు.కనీసం జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీటి సరఫరా అందించలేని చైర్మన్ మశిముక్కు మట్టయ్య పూర్తిగా విఫలమైయ్యారని పలువురు నేతలు పాల్గొన్నారు.ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు వచ్చే భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో ఆలయ చైర్మన్ త్రాగునీటి అందించడంలో విఫలమైయ్యారు.ఇక నైనా.. ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర గుట్ట వద్దకు భక్తులకు త్రాగునీటి అవసరాల దృష్ట్యా శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.